క్లుప్తంగా

ఆర్థికసాయం

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలా రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గ్రామం లో ఇటీవల మృతి చెందిన తల్లోజు సుగుణమ్మ కుటుంబానికి శనివారం రూ.15వేల ఆర్థికసాయం అందించారు. విశ్వకర్మల్లో ఆర్థికంగా వెనకబడ్డ వారికి అందరం కలిసి తమకు తోచిన విధంగా సేవ చేస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తల్లోజు యాదగిరి, ఔసలి జగన్‌చారి, పెద్ద తల్లోజు వెంకటేశ్‌చారి, రాయబండి శేఖర్, చం ద్రమోహన్, నరేందర్, తల్లోజు ఆచారి, బొడ్డు పల్లి రమేశ్‌చారి, కాశిదాసు, దేవునినూరి యుగేందర్, సత్యం, నర్సింహా, ఔసలి శివ, తల్లోజు విష్ణుమూర్తి, చెన్నయ్య, నర్సింహా, బ్రహ్మం, వెంకటేశ్, తల్లోజు బాబుకుమార్ పాల్గొన్నారు.

నియామకం


మహ్మద్ నసీర్‌పాషా

మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు మహ్మద్ నసీర్‌పాషా నియమితులయ్యారు. శనివారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్ నసీర్ పాషాను నియమిస్తూ నియామకపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నియమితులైన నసీర్ పాషా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు న్యాయ సలహాలు, సూచనలు అందించి వారి అండగా ఉంటామ న్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల కేసుల విషయంలో తమవంతు న్యాయ సహ కారం అందిస్తామన్నారు. న్యాయవాదులను కూడా కాంగ్రెస్ పార్టీవైపు ఆకర్షితులను చేసి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తామ న్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్‌లకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. న్యాయవాదిగా పని చేస్తూనే పార్టీ బలోపేతం కోసం పని చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు స్టేజీ వద్ద ఆపాలి

ఎమ్మెల్యేకు విన్నవించిన నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ గ్రామంలో రిక్వెస్ట్ బస్‌స్టేజీ వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ సర్వీసులు ఆపకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని సమీప గ్రామాల ప్రజలు, నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శని వారం సమీప గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. కర్కల్‌పహాడ్ రిక్వెస్ట్ బస్‌స్టేజీ వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపక పోవ డంతో కర్కల్‌పహాడ్‌తో పాటు ఎక్వాయిపల్లి, మర్రిపల్లి, చరికొండ, ముద్వీన్, పల్లె చెలక తండా, వాస్‌దేవ్‌పూర్, గోవిందాయిపల్లి, బాలాజీనగర్, నార్లకుంట తదితర పది గ్రామాల ప్రజలు అనేక ఇక్కట్లు పడుతు న్నారని తెలిపారు. బస్సులు ఆపితే ఉద్యో గులు, విద్యార్థులు, వ్యవసాయదారులు, కూరగాయల విక్రేతలు, వ్యాపారులు త్వరగా, కల్వకుర్తి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు, రాక పోకలు సాగించేందుకు వీలుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఇం దుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారని ఆయా గ్రామాల నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌గౌడ్, రఘుపతి, మోమిన్, పాండు, వెంకటేశ్, జగ న్, శేషు తదితరులున్నారు.

అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయండి

ఎంపీడీఓ శ్రీకాంత్

తలకొండపల్లి: ఓటర్ జాబితాలో అభ్యంతరా లుంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. ఇప్ప టికే పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసినట్లు శనివారం ఎం పీడీఓ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ జాబితాను ప్రద ర్శించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవడానికి అవకాశం ఉంటుం దని అధికారులు సూచించారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వ ర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశం సనీయమని ఆమనగల్లు సీఐ బి.ప్రమోద్‌కు మార్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్న దానం చేయడం గొప్ప విషయమన్నారు. పట్ట ణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు ఉప్పల రాములు తండ్రి జంగ య్యయాదవ్ స్మారకార్థం వీల్స్ ఆన్‌మీల్స్ పేరిట ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఈ ప్రాంతంలో నిస్వార్థంగా సేవలు అం దిస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు.

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే చొరవతో నాలా పనులు
బీఆర్‌ఎస్ నాయకుడు కైసర్‌బామ్


నాలా పనులను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పహాడీషరీఫ్: ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితాఇం ద్రారెడ్డి చొరవతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని నబీల్ కాలనీలో ముంపు సమస్యకు త్వరలోనే శాశ్వత పరి ష్కారం లభించనుందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కైసర్ బామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫూ ద్దీన్ హామెద్ అన్నారు. నబీల్ కాలనీలో కొద్దిమేర నిలిచిన నాలా పనుల సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మిగిలిన పనులు పూర్తిచే సేందుకు రూ.1.66 కోట్లు మంజూరు చేయించారు. 150 మీటర్ల పొడవులో చేయనున్న పనులకు సంబం ధించిన భారీపైప్‌లు కూడా బస్తీకి చేరుకున్నాయి. ఎమ్మెల్యే ఆదేశానుసారం స్థానిక బీఆర్‌ఎస్ నాయ కులు శనివారం కాలనీలో పర్యటించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. నబీల్ కాలనీలో మొదటి దశలో పనులు ఇప్పటికే పూర్తికాగా, రెండో దశలో రూ.6.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు కొన్ని కారణాలతో ప్రారంభం కాలేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులతో చర్చించి ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరు చేయించా రన్నారు. ఈ పైప్‌లైన్‌ను ముందున్న నాలాలో కల పడం ద్వారా ఇక ప్రజలకు ఇబ్బందులు ఉండవ న్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే సబితా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నా యకులు సయ్యద్ బదర్, మేరాజ్ ఖాన్, కరీం, సయ్య ద్ ఆరీఫ్ అలీ, మహ్మద్ సలీం, అలీ మన్సూరీ, అజీం ఖాన్, మహ్మద్ జావిద్, ఫైసల్ ఖాన్, అహ్మద్ అలీ, అహ్మద్ హుస్సేన్, మక్దూం తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

కందుకూరు: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా 320ఏ తరఫున శని వారం హైదరాబాద్‌లో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కన బర్చిన 180 మంది ఉపాధ్యాయులను సన్మానిం చారు. కందుకూరు తరఫున మాన్యగూడ పాఠ శాల తెలుగు ఉపాధ్యాయుడు కె.గోవర్ధన్, దాసర్ల పల్లి పాఠశాల ఎస్‌జీటీ సల్మానుద్దీలను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న సాంకేతికతను అనుసరించి సిలబస్‌లో మార్పులు రావాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదివే పిల్లల్లో ఇం గ్లిష్ మెరుగవ్వాలన్నారు. జాబ్ మార్కెట్‌లో వారు మెరుగ్గా ఉండాలంటే కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ పెంచుకోవాలనిన్నారు. న్యూ ఎడ్యూ కేషన్ పాలసీని ఉపాధ్యాయులు అధ్యయనం చేసి పిల్లల నేటి అవసరాలకు అనుగుణంగా వారు తమను తాము మలచుకోవాలన్నారు. కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ జిల్లా రెండో వైస్ గవర్నర్ సురేశ్‌జగ్నాని, శరత్చంద్రబాబు, యాదయ్యగౌడ్, కందుకూరు అధ్యక్షుడు ఎస్.విఠల్‌రెడ్డి, కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కె.వెంకటేశ్వర్లు గుప్తా, పీఆర్టీయూ నాయకుడు బుచ్చయ్యగుప్తా పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్లకు శిక్షణ ఇప్పించండి

ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గుల్షన్


షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్‌తో ట్రస్మా సభ్యులు

హుడాకాంప్లెక్స్: ప్రభుత్వ ఉపాధ్యాయుల మాది రిగా ప్రైవేట్ సిబ్బందికి కూడా ప్రభుత్వం శిక్షణ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ.గుల్షన్ అన్నారు. శని వారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.శ్రీధర్‌కు ట్రస్మా రాష్ట్ర అధ్య క్షుడు ఎస్.మధుసూదన్, సలహాదారు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుల్షన్ మాట్లాడుతూ.. పాఠశాలలను ఖచ్చితంగా 220 రోజులు నడిపించి పరీక్షలు నిర్వ హించాలన్నారు. లోకల్ సెలవులుగా అన్నింటిని వర్కింగ్ డేలో కలపాలని కోరారు. కాలేజీలకు అనుమతుల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం ఏ విధంగా విడుదల చేస్తారో అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు కూడా ఇవ్వాలన్నారు. గ్రంథాలయ పుస్తకాలను కూడా ప్రైవేట్ పాఠశాలలకు అనుమ తించాలని వినతిపత్రంలో కోరారు. ఈ విషయా లపై ప్రిన్సిపల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించి నట్లు వారు తెలిపారు.


పహాడీషరీఫ్: అన్నదాన కార్యక్రమంలో సీఐ గురువారెడ్డి


బడంగ్‌పేట: ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఘనంగా గణనాథుడి పూజలు

పహాడీషరీఫ్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాం కాలనీలో యువ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠిం చిన గణనాథుడి వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పహాడీషరీఫ్ ఇన్‌స్పె క్టర్ పి.గురువారెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో ఎస్సై డి.శ్రీను, 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూ వేలం

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ (గార్డెనీయా గ్రోవ్ విల్లాస్ రాంకీ డిస్కవరి సిటీ)లో ప్రతిష్ఠించిన మట్టి గణపతి వద్ద శనివారం లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఈ విల్లాస్‌కు చెందిన బొట్టు అజయ్‌కుమార్‌రెడ్డి–రూపదేవి దంప తులు రూ.10 లక్షల 77 వేల 116 రూపాయలకు లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు అజయ్‌కుమార్‌రెడ్డి దంపతులకు లడ్డూ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో నిర్వా హకులు బీ.సుభాష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విల్లావా సులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట కార్పొరేషన్‌లో..

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లో గణనాథుడి నిమజ్జన కార్యక్రమాలు మొదలుపె ట్టారు. అందులో భాగంగానే గణనాథుని చేతిలోని లడ్డూలకు వేలం పాటలు వేస్తున్నారు. శనివారం శాంతినగర్‌లోని గణనాథుని లడ్డూను వేలం వేయగా బీఆర్‌ఎస్ బీసీ సెల్ కార్పొరేషన్ ఉపాధ్య క్షుడు ఈశ్వరోజు బాలేశ్‌చారి రూ. 3.15 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ దక్కించుకున్న బాలేశ్‌చారిని కాలనీవాసులు ఘనంగా సన్మానిం చారు. అదేవిధంగా శ్రీనిలయ టౌన్‌షిప్ లడ్డూను రూ.30 వేలకు గార్లపాటి హేమంత్‌కుమార్ దక్కిం చుకున్నారు.


మీర్‌పేట: ప్రశాంతిహిల్స్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కాలనీవాసులు


తుక్కుగూడ: లడ్డూ ప్రసాదంతో బొట్టు అజయ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు


బడంగ్‌పేట్: శాంతినగర్‌లో లడ్డూ దక్కించుకున్న బాలేశ్‌చారి

కాటికాపరుల సంఘం వేడుకలు


వీరబాహుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

కందుకూరు: రాష్ట్ర కాటికాపరుల శ్మశానవాటికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆ సంఘం ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల చౌరస్తాలో వీరబాహుడి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు బ్యాగరి సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు బ్యాగరి మల్లేశ్ మాట్లాడారు. కాటికాపరులకు ప్రభుత్వం నుంచి రూ.10లక్షల బీమా, నెలకు రూ.25 వేల భృతి ప్రక టించాలని డిమాండ్ చేశారు. కాటికాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారు ఎవ రైనా చనిపోతే దహన సంస్కారాల నిమిత్తం, స్థానిక తహసీల్దార్ ద్వారా రూ.25 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ బ్యాగరి కుమార్, సభ్యులు బ్యాగరి లక్ష్మయ్య, బ్యాగరి నర్సింహ, బ్యాగరి మహేశ్, బ్యాగరి చెన్నయ్య, బ్యాగరి ప్రశాంత్, బ్యాగరి దానయ్య, ఆర్.అంజయ్య, తిరగమల్ల నర్సింహ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు

ఆమనగల్లు: ఆచార్య దేవో భవ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నగరంలోని పీబీఆర్ కన్వె న్షన్ హాలులో శనివారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పరిధిలోని ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, అబ్దుల్ రహీం, సుదర్శన్‌రెడ్డి, విష్ణుమూర్తి, కిరణ్మయి, అరు ణను లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి.కోటేశ్వ ర్‌రావు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, జిల్లా చైర్మన్‌లు కండె ఓంకారం , లింగయ్య, జూలూరి రమేశ్, మిట్టపల్లి అంజయ్య, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మా రెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, పీఆర్‌ఓ పాషా, సభ్యులు గుర్రం పాండయ్య, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాం తత చేకూరుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి రామేశ్వర వీరాంజ నేయ స్వామి ఆలయంలో శనివారం సభావట్ పద్మారమేశ్‌నాయక్ దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ ప్రత్యేక పూజలు, గిరి ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో సీజీఆర్ చైర్‌పర్సన్ లీలా లక్ష్మారెడ్డి, పారిశ్రా మికా వేత్త లక్ష్మారెడ్డి, నాయకులు బిక్కునా యక్, నర్సింహ, రామకృష్ణ, రాజుగౌడ్, వెం కటేశ్, భరత్‌యాదవ్, కృష్ణయ్య, శ్రీను, రవి, నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, సూర్యానాయక్, పత్యానాయక్ తదితరులున్నారు.


హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మౌలిక వసతుల కల్పనకు కృషి



స్వచ్ఛత హీ సేవ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తు న్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి అన్నారు. శనివారం ఆయన రాగన్నగూడ, ఇం జాపూర్‌లో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టీయూఎఫ్‌ఐడీసీ రూ.7.30కోట్ల వ్యయంతో చేపట్ట నున్న ట్రంక్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంజాపూర్‌లో రూ.4.63 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుండ్లప ల్లి హరితాధన్‌రాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాధవి, శ్రీలత, మంగమ్మ, ఉద యశ్రీ, హరిత, అనురాధ, ఐలయ్య, రవీందర్‌రెడ్డి, శివలింగంగౌడ్, పలువురు అధికారులు, నాయ కులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిం చనున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి సంబంధిం చిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.

నిమజ్జన నియమాలు తప్పనిసరి

మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి సూచించారు. శుక్రవారం ఆమె ఏసీపీ కేవీపీ రాజుతో కలిసి తులేకలాన్ గ్రామంలో పర్యటించారు. అనంతరం వైఎస్సార్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేశ్ వారిని ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ సునీ తారెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా పోలీసుల సూచనలు పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తండాలో..

మంచాల: వినాయక నిమజ్జన కార్యక్రమాలు అవాం ఛనీయ ఘటనలు తలెత్తకుండా నిర్వహించుకో వాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి సూచిం చారు. శనివారం ఆమె మండల పరిధిలోని ఎల్లమ్మ తండాలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పండు గలు ప్రజల్లో మార్పు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీ రాజు, మంచాల సీఐ బాబ్యానాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, స్థానిక యువజన సం ఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం రూరల్: తులేకలాన్‌లో హారతికి మొక్కుతున్న డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ రాజు


మంచాల: ఎల్లమ్మ తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద డీసీపీ సునీతారెడ్డి తదితరులు

'వాదేముస్తఫా'లో పారిశుద్ధ్య కార్యక్రమాలు


నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపా లిటీలోని వాదే ముస్తఫా బస్తీలో పారిశు ద్ధ్యం పడకేసి దోమలు విజృంభించి ఒకే ఇంట్లో అక్కా, తమ్ముడు మృతి చెందడం, స్థానికంగా నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలపై ఈ నెల 12న సాక్షి దినపత్రికలో 'పారిశుద్ధ్యం..అస్తవ్యస్తం' శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మున్సిపాలిటీ కమి షనర్ వాణిరెడ్డి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మి కులు రెండురోజులుగా బస్తీ అంతటా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ చెత్తకుప్పలను తొల గించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురుగు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్‌ను వేశారు. అన్ని వీధుల్లో ఫాగింగ్ నిర్వహిం చారు. ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహిం చారు. ప్రధాన రహదారులపై నోళ్లు తెరిచిన మ్యాన్‌హోళ్లకు కూడా నూతన పైకప్పులను అమర్చారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ పట్ల ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ షేక్ ఫమిదా అఫ్జల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.